موضوع الخطيب: خطبة مختصرة عن الخصائص العشر لليلة القدر

الخطيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: شيخ عبدالله بن قاسم جامعي

رابط القناة : https://t.me/makkahkhutbalu

# ఖుత్బా అంశము

# లైలతుల్ ఖద్ర్ యొక్క పది ప్రత్యేకతలు

إنَّ الْحَمْدَ لِلهِ نَحْمَدُهُ وَنَسْتَعِينُهُ وَنَسْتَغْفِرُهُ، وَنَعُوذُ بِاللهِ مِنْ شُرُورِ أَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ أَعْمَالِنَا، مَنْ يَهْدِهِ اللهُ فَلاَ مُضِلَّ لَهُ، وَمَنْ يُضْلِلْ فَلاَ هَادِيَ لَهُ، وَأَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ حَقَّ تُقَاتِهِۦ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنتُم مُّسۡلِمُونَ ١٠٢

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱتَّقُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُم مِّن نَّفۡسٖ وَٰحِدَةٖ وَخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالٗا كَثِيرٗا وَنِسَآءٗۚ وَٱتَّقُواْ ٱللَّهَ ٱلَّذِي تَسَآءَلُونَ بِهِۦ وَٱلۡأَرۡحَامَۚ إِنَّ ٱللَّهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيبٗا ١

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱتَّقُواْ ٱللَّهَ وَقُولُواْ قَوۡلٗا سَدِيدٗا ٧٠ يُصۡلِحۡ لَكُمۡ أَعۡمَٰلَكُمۡ وَيَغۡفِرۡ لَكُمۡ ذُنُوبَكُمۡۗ وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ فَازَ فَوۡزًا عَظِيمًا ٧١

## మొదటి ఖుత్బా :-

### స్తోత్రాలు మరియు దరూద్ తరువాత :

అన్నిటికంటే ఉత్తమమైనమాట అల్లాహ్ మాట, మరియు అందరికంటే ఉత్తతమైనపద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లమ్ వారి పద్ధతి. అన్నిటికంటే నీచమైనది ఇస్లాంలో

క్రొత్తగా సృష్టించబడివి. బిద్అత్ కార్యకలాపాలు మరియు ఇస్లాంలో క్రొత్తగా సృష్టించబడిన ప్రతికార్యము బిద్అత్ క్రిందికే వస్తుంది మరియు ప్రతిబిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతి మార్గభ్రష్టత్వము నరకములోకి తీసుకువెళ్ళేదే.

ఓ ముస్లింలారా! నేను మీకు మరియు స్వయాన నాకు అల్లాహ్ యొక్క దైవభీతి కలిగి ఉండాలని ఉపదేశిస్తున్నాను మరియు మనముందు తరాల వారి కొరకు మనతర్వాత తరాల వారి కొరకు కూడా ఈ దైవ భీతి గురించే ఉపదేశం చేయడం జరిగింది అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు.

[وَلَقَدۡ وَصَّيۡنَا ٱلَّذِينَ أُوتُواْ ٱلۡكِتَٰبَ مِن قَبۡلِكُمۡ وَإِيَّاكُمۡ أَنِ ٱتَّقُواْ ٱللَّهَۚ] (వాస్తవానికి మేము అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండమని, పూర్వం గ్రంథం ఇచ్చిన వారికీ మరియు మీకూ ఆజ్ఞాపించాము.) కనుక అల్లాహ్ తో భయపడండి, జాగ్రత్త వహించండి, విధేయత చూపండి అవిధేయటకు దూరంగా ఉండండి. మరియు తెలుసుకోండి అల్లాహ్ తఆలా తన వివేకంతో కొన్ని సమయాలకు కొన్ని సమయాలపై ప్రాధాన్యతను ప్రసాదించాడు ఉదాహరణకి జిల్ హిజ్జ మాసం యొక్క మొదటి పది దినాలు సంవత్సరంలోని దినాలలో కెల్లా శ్రేష్టమైనవి మరియు అరఫా రోజు మిగిలిన రోజుల కంటే శ్రేష్టమైనది అదేవిధంగా రమజాన్ మాసం ఇతర మాసాలన్నిటి కంటే శ్రేష్టమైనది మరియు షబ్బేఖద్ర్ రాత్రి రంజాన్ రాత్రులలో కెల్లా శ్రేష్టమైనది. ముఖ్యంగా ఇప్పుడు మనం ఈ లైలతుల్ ఖద్ర్ రాత్రికి గల పది ప్రత్యేకతల గురించి తెలుసుకుందా

- **మొదటి ప్రత్యేకత:** ఈ రాత్రిలో అల్లాహ్ తఆలా ఖురాన్ అవతరణ చేశాడు అల్లాహ్ ఇలా అంటున్నాడు

[إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةِ ٱلۡقَدۡرِ] (నిశ్చయంగా మేము ఈ ఖురాన్ ను ఘనత గల ఆ రాత్రి అవతరింప చేశాము)

ఈ రాత్రిలో ఖుర్ఆన్ ను లిఖితపూర్వకమైనఫలకం (లౌహె మహ్ఫూజ్) నుండి మొదటి ఆకాశంలో ఉన్నటువంటి బైతేఇజ్జా పై అవతరింపజేశాడు మరియు అక్కడినుండి అనేక సందర్భానుసారం ప్రవక్త గారిపై అవతరింప చేయడం జరిగింది.

- ఆ రాత్రికి ఆపేరు రావడానికి గల కారణం ఏమిటంటే ఆ రాత్రికి గొప్ప ఘనత ఉంది ఎలా అయితే ఉదాహరణకి మనం చెప్పుకుంటాం (ఫలానా వ్యక్తి ఘనత గలవాడు)అలాగే ఈ రాత్రికి కూడా గొప్ప ఘనత ఉంది కనుక దేనికైనా గొప్ప గుణం ఉంటే ఆగుణం తోనే దాన్ని మనం పిలుస్తాము.
- మరొక విషయం ఏమిటంటే ఆరాత్రిలో ఆసంవత్సరంలో జరిగే అనేక విషయాల గురించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అనగా విధివ్రాత నిర్ణయించడం జరుగుతుంది అల్లాహ్ ఇలా తెలియజేశాడు.

[فِيهَا يُفۡرَقُ كُلُّ أَمۡرٍ حَكِيمٍ] దానిలో ఆరాత్రి లో ప్రతి విషయం వివేకం తో విశదీకరించ బడుతుంది (ఇబ్నెఖయ్యిం (రహి) గారు అంటున్నారు ఇదే సరైన వాక్యము.) (షిఫా ఉల్ అలీల్ 110/1 )

అందువల్ల రాత్రిలో రాబోయే సంవత్సరం ఏమి జరుగుతుందో దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అల్లాహ్ తఆలా దైవదూతలకు పూర్తి సంవత్సరం లో జరిగే విషయాల పురోగతిని గురించి తెలియజేస్తాడు మరియు తదుపరి సంవత్సరం వరకు ఏమి జరుగుతుందో వారికి వివరాలు మరియు వివరణలను అందజేస్తాడు మరియు అన్నీ వ్యవహారాల భాధ్యతలను వారికి ఆదేశిస్తాడు, మరియు వారి ముందు మరణం, ఉపాధి, పేదరికం,

ధనరికం, సస్యశ్యామలం, కరువు కాటకాలు, ఆరోగ్యం అనారోగ్యం, యుద్ధాలు, భూకంపాలు ఆసంవత్సరంలో జరగబోయేటువంటి అన్నీ విషయాల గురించి స్పష్టంజేయడం జరుగుతుంది. ఇబ్నెఅబ్బాస్(రజి) ఇలాఅంటున్నారు ఆరాత్రిలో లిఖితపూర్వికమైన (లౌహే మహ్ఫూజ్) ఫలకంనుండి రాబోయేటువంటి సంవత్సరంలో జరిగే జనన మరణాలు, ఉపాధి, వర్షం, గురించి నమోదు చేయడం జరుగుతుంది ఎంతవరకంటే చివరికి హాజీలు అనగా ఎవరెవరు హజ్ చేస్తారు అన్నటువంటి విషయం కూడా రాయడం జరుగుతుంది

- **రెండవ ప్రత్యేకత:** ఈ రాత్రిలో దైవదూతలు భూమిపై అవతరిస్తారు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు. [تَنَزَّلُ ٱلۡمَلَٰٓئِكَةُ وَٱلرُّوحُ فِيهَا](ఆ రాత్రి దేవ దూతలు మరియు రూహ్ దిగివస్తారు)

  రూహ్ అనగా దేవదూత జిబ్రాయిల్(అ) గారు ఇబ్నె కసీర్ (రహి) ఈవాక్యం యొక్క వివరణలో ఈవిధంగా తెలియజేశారు అనగా ఈ రాత్రి శుభాలతో కూడుకున్నటువంటిది అందువలన అతిఎక్కువగా దైవదూతలు అవతరణ జరుగుతుంది ఏ విధంగానైతే ఖురాన్ పారాయణ సమయంలో దైవదూతలు అవతరిస్తారో మరియు జ్ఞానం నేర్చుకునే సభలలో దైవదూతలు హాజరావుతారో మరియు జ్ఞానం నేర్చుకునేందుకు బయలుదేరినటువంటి విద్యార్థుల యొక్క మార్గంలో వారి రెక్కలు పరుస్తారో అదేవిధంగా శుభాలు మేళ్ళూ తీసుకొని దైవదూతల అవతరిస్తారు.

- **మూడవ ప్రత్యేకత:** అల్లాహ్ తఆలా ఈ రాత్రిని శుభ ప్రదమైనదిగా చేశాడు అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు. [إِنَّآ أَنزَلۡنَٰهُ فِي لَيۡلَةٖ مُّبَٰرَكَةٍۚ](నిశ్చయంగా మేము దీనిని (ఈఖుర్ఆన్ ను) శుభప్రదమైన రాత్రి లో అవతరింప చేశాము.

- **నాల్గవ ప్రత్యేకత:**అల్లాహ్ ఈరాత్రిని సూర్యోదయం వరకు కూడా శాంతియుతమైనదిగా పేర్కొన్నాడు ప్రతి విధమైనటువంటి చెడు నుండి కల్లోలం నుండి ఆ రాత్రి శాంతియుతంగా ఉంటుంది ఎందుకంటే ఆరాత్రి  సర్వమేళ్లు శుభాలు కలిగి ఉంటుంది ఉదయం వరకు కూడా అలాగే ఉంటుంది.
- **ఐదవ ప్రత్యేకత:** ఎవరైతే ఆ రాత్రిలో నిల్చుని ఆరాధన చేస్తారో అనగా నమాజులు చదువుతారో(పూర్తి విశ్వాసంతో )అలాంటి వారి కొరకు అల్లా ఎంతో గొప్ప పుణ్యఫలాన్ని తయారు చేసిఉంచాడు మరియు ఆయనపై పూర్తి విశ్వాసం కలిగిఉండి పుణ్యసంకల్పంతో నిల్చుంటే (ఖియామ్)చేస్తే అలాంటి వారి వెనుకటి పాపాలు క్షమించబడతాయి. అబూ హురైరా(రజి) కథనం ప్రకారం ప్రకారం ప్రవక్త  ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు **(ఎవరయితే లైలతుల్ ఖద్ర్ రాత్రి నమాజ్ లో నిలచ్చుంటారో  విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో పాటిస్తారో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి) (బుఖారీ-1901  ముస్లిం -759 )**

**ఆరవ ప్రత్యేకత:** ఆ రాత్రిలో నమాజ్ నెలకొల్పడం వెయ్యి నెలల ఆరాధన కంటే ఎంతో మేలైనటువంటిది అనగా 83 సంవత్సరాల ఆరాధన కంటే ఎక్కువ అల్లాహ్  ఇలా సెలవిస్తున్నాడు.

[لَيۡلَةُ ٱلۡقَدۡرِ خَيۡرٞ مِّنۡ أَلۡفِ شَهۡرٖ] **(ఘనమైన రాత్రి వెయ్యి నెలల కంటే మేలైనది)**

అబూ హురైరా(రజి) కథనం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియచేశారు (రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరకద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది. ఈనెలలో ఒక రేయి ఉంది. అది (ఘనతావిశిష్ఠతల రీత్యా) వెయ్యి నెలల కంటే శ్రేష్ఠమైనది. దాని (భాగ్యాని)కి

నోచుకోనివాడు అన్నిరకాల మేళ్ళనూ కోల్పోయినట్లే.) (నసాయి -2106) ఇబ్నె సాది (రహి) ఇలా అన్నారు ఇది ఎంతో మనస్సును అబ్బురపరిచేటువంటిది మరియు ఆశ్చర్యానికి లోనూ చేసేటు వంటిది ఈ ఉమ్మత్ పై ఇది అల్లాహ్ యొక్క అనుగ్రహం ఈ రాత్రి చేసే ప్రతి ఆచరణ వెయ్యి నెలల కంటే మేలైనది అనగా ఎనభై సంవత్సరాల కంటే ఎక్కువ జీవిత కాలాన్ని పొందిన వ్యక్తితో సామాన మైనది.

**ఏడవ ప్రత్యేకత**: మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంగారు ఆ లైలతుల్ ఖద్ర్ రాత్రిని వెతకడానికి చేసేకృషి ఇతర దినాలలో చేసేవారుకాదు ఆయేషా (రజి) తెలియ జేస్తున్నారు మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంగారు చివరి పది దినాలలో ఆరాధన కోసం ఎంతకృషిచేసేవారు అంటే అంతకృషి వేరేదినాలలో చేసేవారుకాదు(ముస్లిం1175)

మరో హదీస్ లో ఇలాఉంది ఆయేషా (రజి) కథనం ప్రకారం మహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంగారి అలవాటు ఏమిటంటే ఎప్పుడైతే రంజాన్ యొక్క చివరిదశ ప్రారంభం అవుతుందో అప్పుడు ఆయన రాత్రి మొత్తం మేల్కొని జాగారం చేసేవారు మరియు తమ ఇంట్లో వారిని కూడా మేల్కొలిపేవారు ఆరాధన కొరకు నడుంబిగించేవారు. (బుఖారి 2024-ముస్లిం 1173)

నడుంబిగించడం అంటే: ఆరాధన కొరకు తమనితాము తయారుచేసుకోవడం ఉత్సాహంతో మనసును లగ్నంచేసి ఆరాధనలో నిమగ్నంఅయ్యేవారు అలవాటును మించి ఆరాధన చేసేవారు భార్యల నుంచి దూరంగా ఉండేవారు సంభోగం నుంచి కూడా దూరంగా ఉండేవారు.

**ఎనిమిదవ ప్రత్యేకత**:మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంగారు లైలతుల్ ఖద్ర్ రాత్రి వెతకడానికి రంజాన్ చివరిదశలో ఏతేకాఫ్ పాటించేవారు ఆయేషా(రజి) తెలియ జేస్తున్నారు మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంవారు మరణం వరకు కూడా రంజాన్ యొక్క

చివరిదశలో ఏతేకాఫ్ పాఠించేవారు ఆయన తర్వాత ఆయన భార్యలు కూడా ఏతేకాఫ్ పాఠించారు. (బుఖారి 2026 -ముస్లిం 1172)

అబూ సయీద్ ఖుద్రి(రజి) కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలియజేశారు నేను లైలతుల్ ఖద్ర్ పొందడానికి మొదటిదశలో ఏతేకాఫ్ పాఠించాను మళ్లీ దానితర్వాత రెండవదశలో కూడా ఏతేకాఫ్ పాఠించాను అయితే ఆ తర్వాత నాదగ్గరకు జిబ్రాయిల్ దూత వచ్చాడు నాతో ఇలా అన్నాడు అది చివరిదశ రాత్రులలో ఉంది కనుక మీలో ఎవరైన ఇప్పుడు ఏతేకాఫ్ చేయాలనుకుంటే చేయండి. (ముస్లిం-1167)

**తొమ్మిదోవ ప్రత్యేకత**: ఆరాత్రిలో ప్రత్యేకంగా అల్లాహ్ తో క్షమాపణ వేడుకోవాలి ఆయేషా(రజి) గారి కథనం ఆమె మహాప్రవక్త సల్లలాహు అలైహివసల్లం గారితో ఇలా అన్నారు ఓ ప్రవక్త గారు ఒకవేళ నేను లైలతుల్ ఖద్ర్ ను పొందితే ఆరోజు రాత్రి ఏమని వేడుకోవాలి అప్పుడు ప్రవక్త గారు అన్నారు ఈ విధంగా వేడుకో [اللهم إنك عفوتحب عفو فاعف عني]

ఓ అల్లాహ్ నువ్వు క్షమించేవాడవు క్షమించడాన్ని ఇష్టపడే వాడవు కనుక నువ్వు నన్ను క్షమించు (అహ్మద్ 171/6)

**పదోవ ప్రత్యేకత**: అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా ఈరాత్రి ఘనతలో ఒక సూరాను అవతరింపచేశాడు ఇది ప్రళయం వరకు కూడా పఠించబడుతుంది దీని ద్వారా ఈ రాత్రి ఘనత మనకుతెలుస్తుంది ఘనతకుగల కారణం ఆ రాత్రికిలో ఖుర్ఆన్ అవతరణ జరిగింది ప్రత్యేకంగా అల్లాహ్ యొక్క నామస్మరణ జరుగుతుంది దేవదూతలు అవతరణ జరుగుతుంది మరియు ఎవరైతే ఆ రోజున నమాజ్ ఆరాధనను నెలకొల్పుతారు వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది

సమస్త ప్రశంసలు అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి ఎవరైతే తన కారుణ్యంతో తన దాసుల కొరకు వరాల వసంతం రంజాన్ మాసాన్ని ప్రసాదించాడో

అల్లా తో దువా ఏమనగా అల్లాహ్ మనందరికీ ఆయన కోరుకున్న విధంగా రంజాన్ ఉపవాసాలు పాటించే భాగ్యాన్ని ప్రసాదించుగాక మరియు ఆయన నామస్మరణలో ఆయనకు కృతజ్ఞత చూపడంలో ఆయన ఆరాధనలో చేయడంలో మనకు సహాయాన్ని చేకూర్చు గాక ఇలా మనఅందరి జీవితాలలో ఖురాన్ శుభాలను అవతరింపజేయుగాక నాకు మరియు మీకు ఆయన వాక్యాల నుండి ఉపదేశాన్ని పొందే భాగ్యాన్ని ప్రసాదించుగాక నేను అల్లాతో పాపాల క్షమాపణ కొరకు వేడుకుంటున్నాను మీరు కూడా అల్లాహ్ తో పశ్చాతాపం చెందండి నిశ్చయంగా ఆయన క్షమించేవాడు మరియు కరుణించేవాడు.

## రెండవ ఖుత్బా

**స్తోత్రం మరియు దరూద్ తరువాత**

- మీరు తెలుసుకోండి అల్లాహ్ మీపై కరుణించుగాక అల్లాహ్ తఆలా తన వివేకంతో లైలతుల్ ఖద్ర్ నిదాచి ఉంచాడు దేనికంటే ఒక విశ్వాసి దానిని పొందడానికి రమజాన్ చివరి పది రోజులు మొత్తం ఆరాధనలో గడపాలని మరియు అతి ఎక్కువగా పుణ్యం సంపాదించుకోవాలి అనే ఉద్దేశంతో అలాకాకుండా ఒకవేళ ఫలానా తేదీ అని తెలిసి ఉంటే కేవలం దాసుడు ఆ రాత్రిలో మాత్రమే ఆరాధన చేసేవాడు.
- ఒకవేళ ఆ రాత్రి గురించి మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారికీ తెలిసిఉంటే దానిని వెతకడానికి పది రోజుల ఏతేకాఫ్ ఎందుకు పాటించేవారు కేవలం ఆ ఒక్క రోజు మాత్రమే పాటించేవారు కదా మరియు తన ఉమ్మత్ కు చివరి పది రోజులు ఏతేకాఫ్ పాటించమనీ ఎందుకు ఆదేశించేవారు కనుక దీని ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే ఆ లైలతుల్ ఖద్ర్

రాత్రినీ పూర్తి పదిరోజుల్లో కూడా వెతకాలి ఎందుకంటే దాని సమయం కచ్చితంగా తెలియదు మరియు ప్రవక్త ముహమ్మద్  సల్లల్లాహు అలైహివసల్లం గారు ఆ రాత్రిని బేసి సంఖ్య రాత్రులలో వెతకమని ఆదేశించారు ఎందుకంటే ఆ రాత్రుల్లో ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇ;అ అంటున్నారు మీరు షబ్బే ఖద్ర్ రాత్రిని రంజాన్ మాసం యొక్క చివరి దశలో బేసి  సంఖ్య రాత్రుల్లో  వెతకండి.(బుఖారి - 2017)
ఆధారాల ద్వారా కూడా మనకు అర్థమయ్యేటువంటి విషయం ఏమిటంటే లైలతుల్ ఖద్ర్ ప్రతి సంవత్సరం కూడా వేరు వేరు రాత్రులలో వస్తుంది కానీ చివరి ఆ పది రాత్రుల్లో  ఉంటుంది.

కనుక దైవ దాసుడు తప్పకుండా ఈ చివరి పదిదినాలు ఆరాధనలో నిమగ్నం అవ్వాలి ప్రజల్లో చాలామంది సోషల్ మీడియాలో ఒకే రాత్రి గురించి ప్రచారం చేస్తూ ఉంటారు అలాంటి విషయాలతో అప్రమత్తంగా ఉండాలి ఒకవేళ ఇందులో జాగ్రత్త వహించకపోతే ఆ రేయిని పొందే గొప్ప అవకాశాన్ని మనం పోగొట్టుకున్న వాళ్ళం అవుతాము.

- ఓ అల్లాహ్ దాసులారా తప్పకుండా ఈ చివరి దశ రంజాన్ లో ఇతర రోజులు కంటే అతి ఎక్కువగా ఆరాధన చేస్తూ కష్టపడాలి దీనికి రెండు కారణాలు ఉన్నాయి ఒకటి లైలతుల్ ఖద్ర్ రేయిని పొందడానికి రెండు ఈ మాసం ముగుస్తుంది కాబట్టి వచ్చే సంవత్సరం వరకు బ్రతికుంటామో లేదో తెలియదు కాబట్టి ప్రతి ఒక్కరూ ఎక్కువగా ఆరాధన చేయాలి.
- ఈ విషయాన్ని కూడా తెలుసుకోండి అల్లాహ్ మీపై కారునించుగాక అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణ కై  అజ్ఞాపించి ఉన్నాడాని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు [ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا]  (నిశ్చయంగా అల్లాహ్,

ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.)

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ పై నీ కారున్యాన్ని అవతరింప చేయి ఆయన ఖలీఫాలు,తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు ప్రేమించు.

- ఓ అల్లాహ్ ఇస్లాం ముస్లిం లకు గౌరవ మర్యాదలు ప్రసాదించు షిర్క్ ,ముష్రిక్ లను అవమాన బరుచు నీవు నీ ధర్మం అయిన ఇస్లాం కు శత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపశకులకు నీ సహాయాన్ని అందించు.
- ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రత ను ప్రసాదించు మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు ,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారీగా చేయి .
- ఓ అల్లాహ్ మేము నీతో ఇహపరాల మేళ్ల గురించి ప్రశ్నిస్తున్నాము మాకు తెలిసిన వాటి గురించి మరియు మాకు తెలియని వాటి గురించి మరియు ఇహపరాల్లో జరిగేటువంటి నష్టం నుండి  నీ యొక్క శరణు వేడుతున్నావు ప్రశ్నిస్తున్నాము మాకు తెలిసిన వాటి గురించి మరియు మాకు తెలియని వాటి గురించి.
- ఓ అల్లాహ్ మేము నీతో స్వర్గం గురించి ప్రాధేయపడుతున్నాము మరియు ఆ స్వర్గం  లోకి ప్రవేశించేటువంటి ఆచరణని మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము  మరియు ఆ నరకం నుండి నీ శరణు వేడుకుంటున్నాము మరియు  నరకానికి దగ్గర చేసేటువంటి ప్రతి పని నుండి నీ శరణు కోరుకుంటున్నాము.
- ఓ అల్లాహ్ మాలో ధర్మాన్ని సరిదిద్దు మా ధర్మాన్ని కాపాడుకునే భాగ్యాన్ని మాకు ప్రసాదించు మరియు మా ప్రపంచాన్ని కూడా సరిచైయు మరియు మా పరలోకాన్ని కూడా సరి చేయు మేలైన జీవితాన్ని ప్రసాదించు చెడు మరణం నుండి కాపాడు.

- ఓ మా ప్రభువా ఇహలోకం లో మాకు మంచిని ప్రసాదించు పరలోకం లోనూ మంచిని ప్రసాదించు ఆ నరకం నుండి కాపాడు.
- سُبۡحَٰنَ رَبِّكَ رَبِّ ٱلۡعِزَّةِ عَمَّا يَصِفُونَ وَسَلَٰمٌ عَلَى ٱلۡمُرۡسَلِينَ وَٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ


రచన

మాజిద్ బిన్ సూలైమాన్ అర్రస్సీ

జుబైల్ పట్టణం, సౌదీ ఆరేబియ

అనువాదం

షైక్ అబ్దుల్లాహ్ జామయి

+919985414767

Abdshaik69@gmail.Com